www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 179 | శుక్రవారం | 25, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# ఉగ్రవాదుల అంతు చూస్తాం..

- ఆ ఉగ్రవాదులు భూమ్మీద ఎక్కడ దాక్కున్నా పట్టుకుంటాం
- 'పహల్గాం' హంతకులను, వారికి మద్దతిస్తున్న వారిని కలలో కూడా ఊహించనట్లు శిక్షిస్తాం
- ఇది పర్యాటకులపై దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడికి శత్రువుల దుస్సాహసం
- ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేసమయం ఆసన్నమైంది: ప్రధాని మోదీ
- మద్దతు ప్రకటించిన దేశాలకు కృతజ్ఞతలు

పట్నా, ఏప్రిల్ 24, (వార్త వేదిక సూర్య):

పహల్గాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల అంతు చూస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆ హంతకులు భూమ్మీద ఎక్కడ దాక్కొన్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామన్నారు. ఉగ్రవాదులకు, ఉగ్రమూకలకు మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ



సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు తీవ్రమైన హెచ్చరిక చేశారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తన ప్రసంగం ఆరంభంలో 'పహల్గాం ఉగ్రదాడిలో అసువులుబాసిన మన కుటుంబ సభ్యుల గౌరవార్థం మనమంతా మౌనం పాటిద్దాం' అని మోదీ సభికులను కోరారు. ప్రధానితో పాటు సభకు హాజరైన వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి, మృతులకు అంజలి ఘటించారు.

మిగతా 2లో..

## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

**కాశ్మీర్ దాడి ఘటన పరిణామాలపై చర్చ**

**రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి**

న్యూఢిల్లీ,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య):

కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవ డంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు

మిగతా 2లో..





## ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

- పహల్గామ్ దాడి హేయమైన చర్య
- అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన
- భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు
- విపక్షాల సూచనలకు ప్రభుత్వం అంగీకారం

న్యూఢిల్లీ,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య):

ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు.

మిగతా 2లో..

## సింధూ జలాలు అడ్డుకోవడం యుద్ధప్రకటనే!

- ప్రతీకార చర్యలను ప్రకటించిన పాకిస్తాన్ సిమ్లాతో
- సహా అన్ని ఒప్పందాలు రద్దు పాక్ గగనతలం
- మీదుగా భారత్ విమానాల ప్రయాణంపై నిషేధం
- భారతీయులకు సార్క్ వీసా పర్మిట్లు నిలిపివేత
- భారత్‌తో వాణిజ్య లావాదేవీలకు బ్రేక్

ఇస్లామాబాద్: పహల్గామ్ దారుణ దాడి తర్వాత భారత ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల నేపథ్యంలో మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము ప్రతిస్పందించాలని

మిగతా 2లో..





## ప్రపంచానికి దారిచూపే భారత్ సమ్మిట్

- నేటి నుంచి రెండు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు
- 100కు పైగా దేశాల నుండి 450 మంది ప్రతినిధుల రాక
- హెచ్ఐసిసిలోని నోవాటెల్‌లో జరగనున్న సదస్సు
- చరిత్రలో నిలిచిపోతుందన్న డిప్యూటీ సిఎం భట్టి
- నేడు హైదరాబాద్ డిక్లరేషన్ ఆవిష్కరణ
- రాహుల్ స్వప్నమైన న్యాయ్‌ను ప్రతిబింబించేలా ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య):

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 25, 26 తేదీల్లో 'భారత్ సదస్సు–2025' నిర్వహించనుంది. ఈ సదస్సులో 100కు పైగా దేశాల నుండి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025. రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..



## పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య):

ఇండియా జస్టిస్ రిపోర్ట్ – 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.



## ట్రంప్ నిర్ణయానికి కోర్టులో చుక్కెదురు

- స్వల్ప కారణాలతో విద్యార్థుల వీసాల రద్దు
- వాటిని పునరుద్ధరిస్తూ న్యాయస్థానం ఆదేశాలు

వాషింగ్టన్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య):

వీసాల రద్దుతో ఇబ్బంది పడ్డ భారత్ విద్యార్థులకు ఊరట దక్కింది. వీరితో పాటు పలుదేశాలకు చెందిన



వారు కూడా ఉన్నారు. అమెరికాలో ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపేసిన ఎస్ఈవీఐఎస్ అంటే స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందిన వారున్నారు. అమెరికా విదేశాంగశాఖ వీరి వీసాలను రద్దు చేయడంతోపాటు ఎస్ఈవీఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ అంటే ఓటిపి కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలల పాటు– అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్–1బీ వర్క్ వీసా

మిగతా 2లో..

## ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

- కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ మండిపాటు
- 25న క్యాండిల్ ర్యాలీలకు పిలుపు

న్యూఢిల్లీ,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య): పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి సీడబ్ల్యూసీ తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు– చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఏప్రిల్ 25న దేశ వ్యాప్తంగా



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశం యావత్తు ఒక్కటిగా ఉందని, ఈ విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని తాజా పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ స్పష్టం చేశారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడతామన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుం డటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.




## గోదావరి-బనకచర్లను ఆపండి

- నదీయాజమాన్య బోర్డులకు ఇఎన్‌సి లేఖ

హైదరాబాద్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య):

గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్–ఇన్–చీఫ్ లేఖ రాసింది. గోదావరి – బనకచర్ల లింక్ విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి

మిగతా 2లో..



## రెండుమూడు వారాల్లో కాళేశ్వరం నివేదిక

- సిద్ధంచేస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్

హైదరాబాద్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య):ం

కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్టు రెండు మూడు వారాల్లో పూర్తి కానుంది. ప్రస్తుతం కమిషన్ విజిలెన్స్ రిపోర్టును స్టడీ చేస్తోంది. ఇప్పటి వరకు వివిధ కోణాల్లో ఇంజినీర్లను, నిర్మాణ సంస్థలను ప్రశ్నించి వారి వద్ద నుంచి అఫిడవిట్లను స్వీకరించిన కమిషన్ త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు– అప్పటి మంత్రులు హరీశ్ రావు, ఈటలను

మిగతా 2లో..

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

- గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం
- ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య): తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు- తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు- సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ- దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## ఉగ్రవాదుల అంతు చూస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. "పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, ఈ కుట్రకు సహకరించిన వారిని.. వారు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తాం" అని మోదీ స్పష్టం చేశారు. సాధారణంగా హిందీ, ప్రాంతీయ భాషల్లో ప్రసంగాన్ని ఆరంభించే ప్రధాని.. గురువారం హఠాత్తుగా కొద్దిసేపు ఆంగ్లంలో మాట్లాడారు. "మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి యావత్ ప్రపంచానికి నేను ఒక్కటే చెబుతున్నా. అమాయకుల ప్రాణాలు తీసిని ప్రతి ఉగ్రవాదినీ భారత్ వెతికి పట్టుకుంటుంది. వారి వెనక ఉన్నవారినీ వదిలిపెట్టబోం. అందరినీ కఠినంగా శిక్షిస్తాం. వారి అంతు చూసేందుకు ఎంతవరకైనా వెళ్తాం. భారతదేశ స్ఫూర్తిని ఉగ్రవాదం ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేదు. ఉగ్రవాదాన్ని క్షమించే ప్రసక్తే లేదు" అని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ వెనక్కి తగ్గదన్న సందేశాన్ని, ముష్కరులకు హెచ్చరికనూ మోదీ ప్రపంచానికి తెలియజేసేందుకే ఆంగ్లంలో మాట్లాడారు. అనంతరం ఆయన హిందీలో ప్రసంగించారు. "బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తాం. యావత్ దేశం దీనికి కట్టుబడి ఉంటుంది. మానవత్వంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ మనతోనే ఉన్నారు. ఈ కష్ట సమయంలో అనేక దేశాల ప్రజలు, నేతలు మనకు మద్దతుగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు" అని ప్రధాని చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం ఉగ్రవాదం వెన్ను విరిస్తుందన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న దారుణ ఘటనను దేశమంతా ఖండిస్తోందని, బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తోందని చెప్పారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని, ఓ మహిళ సోదరుడిని, మరో మహిళ జీవిత భాగస్వామిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి కాదు. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన దుస్సాహసం" అని ప్రధాని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైందని మోదీ స్పష్టం చేశారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## గోదావరి-బనకచర్లను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, -ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది. ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి - బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల ప్రక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి -ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతుండగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పోరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.

# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు.

సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు- మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై-నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు



చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు.

ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు-వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.

## సింధూ జలాలు అడ్డుకోవడం యుద్ధప్రకటనే!

(మొదటి పేజీ తరువాయి)

దీనిని చావుదెబ్బగా భావించిన ఇస్లామాబాద్ మరో గత్యంతరంలేని పరిస్థితుల్లో ఈ ఒప్పందం ప్రకారం పాక్ కు నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం నదీజలాల హక్కుల అతిక్రమణగా పేర్కొంది. దీనిని యుద్ధ చర్య గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది.

దీనిపై నేషనల్ పవర్ స్పెక్ట్రం స్పందిస్తుందని మాత్రం పేర్కొంది. పాక్ లో ప్రవహించే సింధు, జీలం, చీనాబ్.. జలాలు పారకపోతే.. సగం దేశం ఎడారిగా తయారవుతుంది. కోట్లాది మంది పై దీని ప్రభావం పడుతుంది. ఇప్పటికే పాకిస్తాన్ లో తీవ్రమైన నీటి కొరత ఉంది. భారత్ అశనిపాతం వంటి నిర్ణయంతో పాకిస్తాన్ కు చావుదెబ్బ తప్పదు. కానీ, పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది. సిమ్లాతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాల నిలిపివేత పాకిస్తాన్ హక్కుగా పేర్కొంది. కానీ, భారతదేశం తన నిర్ణయాలని విరమించుకునే వరకూ తామూ సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ఒప్పందాలను రద్దు చేసుకునే హక్కును వినియోగించుకొంటున్నట్లు పాక్ ఒక ప్రకటనలో తెలిపింది.

# ప్రపంచానికి దారిచూపే భారత్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

ఇందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ చేసింది. ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది. ఇక హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భట్టి అన్నారు. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తామని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తామని తెలిపారు. సదస్సులో అంతర్జాతీయ న్యాయం, సమానత్వం, ప్రగతిశీల సహకారం వంటి అంశాలపై ఉన్నత స్థాయి ద్వైపాక్షిక, సైద్ధాంతిక చర్చలు జరుగుతాయి.

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్యానెల్ డిస్కషన్స్ ఉంటాయి. 25న 'హైదరబాద్ డిక్లరేషన్'ను ఆవిష్కరించనున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలకోపన్యాసం చేయనున్నారు. ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ప్రసంగిస్తారు. అర్జెంటినా విదేశాంగ మాజీ మంత్రి జోర్జ్ టయానా, కొలంబియా కార్మిక శాఖ మాజీ మంత్రి, సెనేటర్ క్లారా లోపెజ్ ఓబ్రెగాన్, స్వీడన్ విదేశాంగ మాజీ మంత్రి అన్ లిండె, క్యూబా కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల హెడ్ ఎమిలియో లొజాడా, మలేషియా న్యాయ శాఖ మంత్రి ఎం.కుల సేగరన్‌లతో పాటు దేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు దిగ్విజయ్ సింగ్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనాటె, సల్మాన్ ఖుర్షీద్, జ్యోతిమణి తదితరులు సదస్సుకు హాజరు కానున్నారు.

### ఏర్పాట్లను పరిశీలించిన నేతలు

రెండు రోజుల పాటు నోవోటెల్ హోటల్‌లో జరగనున్న భారత్ సమ్మిట్ ఏర్పాట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి నటరాజన్ మీనాక్షి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం సాయంత్రం పరిశీలించారు. ప్రతినిధుల సమావేశం హాల్, కాన్ఫరెన్స్ హాల్, జస్టిస్ హాల్, లిబర్టీ హాల్, ఎక్స్పో పాత్ ఆఫ్ జస్టిస్ హాల్, ఫోటో ఎగ్జిబిషన్, రిసెప్షన్ ఎదురుగా చరకా పై నూలు వడుకుతున్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 సంవత్సరాలు కావడం, అలీన ఉద్యమానికి బీజాలు వేసిన బాండుంగ్ సదస్సు 70వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల భారత్ సమ్మిట్ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

ప్రపంచంలో భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, ప్రజాస్వామికంగా పెను మార్పులు సంభవిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం తొలిసారిగా ఈ సదస్సును నిర్వహిస్తుందన్నారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ స్వప్నమైన 'న్యాయ్'ను ప్రతిబింబించేలా ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై చర్చలు ఉంటాయని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించిన 'తెలంగాణ రైజింగ్'పై కూడా చర్చిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంపై అంతర్జాతీయ ఇన్వెస్టర్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివరిస్తామని తెలిపారు.

## ట్రంప్ నిర్ణయానికి కోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఓపీటీ- స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. మరోవైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలోపడ్డారని చెబుతున్నాయి. ఈనేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు. ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగించారన్నారు. తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఒక విద్యార్థిపై గృహహింస కేసు నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దయిన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటు-న్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్నవారి పరిస్థితిని ఏఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.


# హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

### నిఘా హెచ్చరికలతో భద్రత కట్టుదిట్టం

హైదరాబాద్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య): కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. నిఘా హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేస్తున్నారు. భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి కంటెస్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్‌ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేయనున్నారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేసిన సందర్భంగా డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటికే -టె-ర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇం-టె-లిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్టు-తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాలను గురువారం (ఏప్రిల్ 24) రాత్రి నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీ సహా అనుమానిత ప్రాంతాల్లో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు.

## రెండుమూడు వారాల్లో కాళేశ్వరం నివేదిక

(మొదటి పేజీ తరువాయి)



ప్రశ్నించే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్రమాలపై విచారణ కోసం గత ఏడాది మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడవును పొడిగించగా ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడవు పొడిగించనున్నట్లు- సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. కమిషన్ తుది దశ విచారణను ఇవాళ ప్రారంభించింది. ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు- తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్ ఎన్‌డీఎస్‌ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు- సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఫైనల్ రిపోర్టును అందజేయనుంది.

## కాశ్మీర్‌లో పర్యాటకంపై తీవ్ర దెబ్బ

### ఉగ్రదాడితో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు

శ్రీనగర్,ఏప్రిల్24(వార్త వేదిక సూర్య): పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు



రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు. వారి దగ్గర వివిధ పనులు చేస్తూ పలువురు కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఉగ్రవాదుల దాడితో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. పర్యాటకులంతా పహల్గాం నుంచి తిరిగి వెళ్లిపోయారు. పలువురు స్థానికులు కూడా సురక్షిత ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. దాంతో అక్కడి దుకాణాలు, హోటళ్లు మూతపడ్డాయి. దాంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము బతికేదెలా అని వారు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితి తమకు గతంలో ఎన్నడూ ఎదురుకాలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, గత మంగళవారం మధ్యాహ్నం ఐదుగురు ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా నరమేధం సృష్టించారు. విహారయాత్రకు వచ్చిన మహిళలు, పిల్లలను విడిచిపెట్టి పురుషులను కాల్చిచంపారు. అనంతరం తాపీగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## పహల్గామ్ ఉగ్రదాడిపై సంగీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ

**సికింద్రాబాద్,ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):**
కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, సీతాఫలమండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేశారు.అందరూ చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని దేశభక్తి నినాదాలతో "ఉగ్రవాదాన్ని ఖండించండి", "అమరవీరులకు వందనం" అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం సరిహద్దుల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబ సభ్యుల బాధ మాటలతో వివరించడం సాధ్యం కాదు. దేశం కోసం ప్రతి పౌరుడు ఏకతాటిపై ఉండాలి అని అన్నారు కార్పొరేటర్ హేమ గారు ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. "ఇలాంటి దాడులు భారతీయుల ఐక్యతను దెబ్బతీయలేవు అని ప్రతి భారతీయుడు శాంతి, అహింస, దేశభక్తి పట్ల నిబద్ధతతో ఉండాలి అని పేర్కొన్నారు.ర్యాలీ ముగింపు సందర్భంగా అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనంగా నిలిచి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## ఎల్ఓసి చెక్కును అందచేసిన కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్,ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో సోమాజిగూడ డివిజన్ దుర్గానగర్ కాలనీ కి చెందిన చెన్నయ్య అనే వ్యక్తి మాజీ మంత్రి ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక కార్పొరేటర్ వనం సంగీత



శ్రీనివాస్ యాదవ్ ఆఫీస్‌లో వారికి 1,50,000 విలువగల ఎలఓసి చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో హస్తినపురం డివిజన్ లో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. భారస పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని జెండా పండుగకు ముఖ్య





అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే జననేత అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నందనవనం వార్డు ఆఫీస్ పక్కన, ఇంద్రసేనరెడ్డి నగర్, జెడ్.పీ.రోడ్డు వద్ద జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ నందు జరిగే సభను మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షులు సత్యంచారి, మహిళా అధ్యక్షురాళ్లు ఆదిలక్ష్మి, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు బీఆర్ఎస్ యువజన నాయకుడు రాఘు యాదవ్ కృషి

**ఆదర్శ కాలనీ బస్తీ దవాఖాన పరిస్థితులపై ప్రత్యేక దృష్టి**

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):**
ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘ అధ్యక్షుడు రాఘు యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఆదర్శ కాలనీలోని బస్తీ దవాఖానను సందర్శించి అక్కడ నెలకొన్న మౌలిక వసతుల లోపాలను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా దవాఖానకు వచ్చే రోగులు, స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు. "బాత్రూం వసతులు లేవు, మంచినీరు మరియు వాడుక నీటి సరఫరా అందుబాటులో లేదు. కిటికీల అద్దాలు పగిలిపోవడం వలన రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. అని స్థానికులు పేర్కొన్నారు.

ఈ సమస్యలు విన్న వెంటనే రాఘు యాదవ్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మౌలిక వసతులు వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని గౌరవించే విధంగా ప్రభుత్వ సౌకర్యాలు ఉండాలని ఆయన పేర్కొన్నారు.ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో ముందుకు సాగుతామని రాఘు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైసి రెడ్డి, అరుణ్ ముదిరాజ్, సూరి, సులేమాన్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్ నేత తదితరులు పాల్గొన్నారు.





# వేసవి కాలంలో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

**విద్యాశాఖ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర అధ్యక ప్రధాన కార్యదర్శిలు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), లచ్చుమల్ల వెంకన్న (ఎల్.వి)**



**సికింద్రాబాద్, ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):**
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) సూచనలు – ప్రాతినిధ్యం

1. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా ఉద్యమించాలి. హేతుబద్ధీకరణ వెంటనే చేపట్టాలి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి. ఈ కార్యక్రమం ఎల్లప్పుడూ జరుగుతుండాలి. ప్రతి వేసవి కాలంలో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి.
2. ప్రభుత్వం చేపట్టబోయే తెలంగాణ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ వ్యవస్థను స్వాగతిస్తునే క్రింది సూచనలు పరిగణలోకి తీసుకోవాలి. ప్రతి గ్రామంలో నర్సరీ నుండి 3వ తరగతి వరకు పాఠశాలను కొనసాగించాలి మరియు తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఇవ్వాలి. పర్యవేక్షణ కోసం ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయుల పోస్టును మంజూరు చెయ్యాలి. మండలములోని ప్రతి రెవెన్యూ గ్రామంలో 4 నుండి 8 వ తరగతి వరకు పాఠశాలను ఏర్పాటుచేసి దాని పరిధిలో ఉన్న గ్రామాల పాఠశాలల నుండి పిల్లలను బాధ్యతాయుతమైన రవాణా సౌకర్యం కల్పించాలి. పిల్లల రక్షణకు ప్రాధాన్యతని ఇవ్వాలి. ప్రతి సబ్జెక్టుకి కనీసం ఒక ఉపాధ్యాయున్నీ ఇచ్చి RTEకి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి. పర్యవేక్షణ మరియు పాఠశాల నిర్వహణ కోసం గ్రేడ్ – II గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులును ప్రమోషన్ ద్వారా అర్హత కలిగిన స్కూల్ అసిస్టెట్స్ లను నింపాలి. మండలానికి కనీసం 5 తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను 9 – 12 తరగతుల వరకు ప్రారంభించి అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్లుగా పదోన్నతి కల్పించాలి. వీటి లోకి పిల్లలను దగ్గరలోని గ్రామాల నుండి తీసుకొని రావడానికి బాలురు మరియు బాలికలకు వేరు వేరు రవాణా సౌకర్యం కల్పించాలి. ఈ విషయం లో బాలికల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలి. పర్యవేక్షణ, పాఠశాల నిర్వహణ కోసం గ్రేడ్ – I ప్రధానోపాధ్యాయుల పోస్టులను ఏర్పాటు చేసి పదోన్నతి ద్వారా నింపాలి.

ఇంటర్ విద్య కూడా దీనిలో ఉంటునందున ప్రస్తుత జూనియర్ కాలేజీల మనుగడను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

విద్యార్థులకు సెమీ రెసిడెన్షియల్ విధానంలో బోధన కొనసాగించి ఉదయం అల్పహారం, మధ్యాహ్నం పౌష్టిక భోజనం, సాయంత్రం స్నాక్స్ లను తమిళనాడు ప్రభుత్వ తరహాలో ప్రభుత్వమే బాధ్యత తీసుకొని అందించాలి.

పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఆటలు, యోగ, సాంస్కృతిక మరియు కళల కార్యకలాపాలు నిర్వహించే విధంగా పాఠశాలల ఏర్పాటు ఉండాలి.

3. పాఠశాలలో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయడానికి జాబ్ క్యాలెండర్ ను ఏర్పాటు చేస్తూ అప్పటివరకు బోధనకు ఆటంకం కలగకుండా ప్రతి అకాడమిక్ క్యాలెండర్ లో విద్యా వాలింటర్లను నియమించాలి, భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలి.ప్రస్తుతం పర్యవేక్షణ పూర్తిగా కొరవడినందున పర్యవేక్షణ కోసం వెంటనే మండలానికి ఒక రెగ్యులర్ మండల విద్యాధికారిని, శాసనసభ నియోజకవర్గానికి ఒక రెగ్యులర్ జిల్లా ఉపవిద్యాధికారిని, జిల్లాకు ఒక రెగ్యులర్ విద్యాధికారిని నియమించాలి. ప్రైవేట్ పాఠశాలల విద్యా వ్యాపారాన్ని అరికట్టి పుట్టగొడుగుల్లా పాఠశాలలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిబంధనలు కఠినంగా విధించాలి. అన్ని రకాల వసతులు, పర్మిషన్లు ఉంటేనే అనుమతులు మంజూరు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లకు రావాల్సిన వేతన సవరణ (PRC)ని తక్షణమే అమలు చెయ్యాలి, 5DAలను వెంటనే విడుదల చేయ్యాలి.

అదే విధంగా పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే వారికి చెల్లించి ఉపాధ్యాయులకు భరోసా కల్పించాలి. విద్యాశాఖను నాన్ – వెకేషన్ డిపార్ట్మెంట్‌గా పరిగణించి, ఉపాధ్యాయులకు వేసవికాలంలోనే శిక్షణా తరగతులు మరియు విద్యాభివృద్ధి కోసం వారి సేవలను వినియోగించుకోవాలి.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ యువజన నాయకుడు రాఘు యాదవ్ పిలుపు

**27న ఎల్కతుర్తిలో భారీ స్థాయిలో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ**

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):**
తెలంగాణ ఆత్మగౌరవానికి మూలస్తంభంగా నిలిచిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, ఈ నెల 27న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభను ఘనంగా విజయవంతం చేయాలని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రాఘు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఆదర్శ కాలనీలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పోషించిన పాత్ర చిరస్మరణీయమైనది. పార్టీ స్థాపకుడు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేసిన త్యాగాలను గుర్తు చేసుకునే ఈ మహాసభ అందరికీ గర్వకారణం కావాలి. ప్రతి కార్యకర్త, యువజన నాయకుడు ఈ సభలో పాల్గొని పార్టీ



గర్వాన్ని పెంచాలి" అని ఉత్సాహంగా పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఇది మార్గనిర్దేశకంగా నిలుస్తుందన్న విశ్వాసం వ్యక్తమవుతోందన్నారు

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మైసి రెడ్డి, అరుణ్ ముదిరాజ్ సూరి, సులేమాన్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్ నేత తదితరులు పాల్గొన్నారు.




## పహల్గాం ఉగ్రదాడిపై మైలర్‌దేవ్‌పల్లి యువత ఆగ్రహం

**- కాటేడాన్ నుంచి శివాజీ చౌక్ వరకూ క్యాండిల్ ర్యాలీ**

**ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**మైలర్‌దేవ్‌పల్లి యువత డిమాండ్**

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):**
జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగించగా, ఈ ఘటనపై మైలర్ దేవ్ పల్లి యువత బహిరంగంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తపరచారు. గురువారం సాయంత్రం కాటేడాన్ నుంచి మైలర్ దేవ్ పల్లి శివాజీ చౌక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక యువతతో పాటు సేవా భారతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'భారత్ మాతా కి జై' ఉగ్రవాదులను శిక్షించాలి' అనే నినాదాలతో ప్రాంతం మార్మోగింది. పౌరుల నుంచి మంచి స్పందన లభించింది. ర్యాలీ ముగింపులో హనుమాన్ దేవాలయం వద్ద ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పర్యాటకుల కోసం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు




మాట్లాడుతు: "ఇలాంటి హింసాత్మక దాడులు దేశ ఐక్యతను దెబ్బతీయలేవు. కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని బాధ్యులపై కఠినమైన శిక్షలు విధించాల అని పేర్కొన్నారు. మైలర్ దేవ్ పల్లి యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**- కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల**

**సికింద్రాబాద్,ఏప్రిల్ 24 (వార్త నివేదిక సూర్య):**
భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)పార్టీ పిలుపు మేరకు మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఉప్పర బస్తీ BNR గార్డెన్ వద్ద బి అర్ ఎస్ పార్టీ జెండా దిమ్మెలకు కలర్స్, వాల్ పెయింటింగ్ మరియు గోడలకు రజతోత్సవ సభ పోస్టర్ గోడకు నాయకులతో కలిసి అతికించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా పార్టీ 25 ఏళ్ల సంబరాలు జరిపేందుకు వరంగల్ జిల్లా ఏల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభ కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు మా డివిజన్ నుండి వేలాదిగా చలో వరంగల్ కార్యక్రమానికి తరలివెళ్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు కరాటే రాజు, నవీన్, రవి, శరణ్, మణి మంజరి,విజయ లక్ష్మి,



లక్ష్మి,లలిత,అనిత, అరుణ, భాగ్య,రేవతి, పింకీ, సంగీత,పద్మ, పూలమ్మ,ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో జరిగే పూలే అంబేద్కర్ జన జాతరలో పాల్గొనండి

**మంద నగేష్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు పి.శేఖర్ పిలుపు**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**
దేశంలో సామాజిక మార్పుకు నాంది పలికిన మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా ఏప్రిల్ 28న, నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో జరిగే పూలే అంబేద్కర్ జన జాతరలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా, నల్లగొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



మంద నగేష్, ఉపాధ్యక్షులు పి శేఖర్లు పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ బార్ అసోసియేషన్ ఆఫీసులో జాతర కరపత్రాలను ఆవిష్కరించారు.

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున,సీనియర్ న్యాయవాదులు అనంతల శంకరయ్య, దర్శనం నరసింహ, ఎం మోహన్ రెడ్డి, మల్లేపల్లి ఆదిరెడ్డి పందుల సైదులు గౌడ్,రమేష్, మామిడి ప్రమీల, మోర ప్రవీణ్ కుమార్, స్వామినాథ, నాగరాజు, శివాజీ, యాదగిరి,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని స్మైల్ వెంచర్‌ను నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి

**మోత్కూరు,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన సర్వే నెంబర్ 457 లో స్మైల్ నూతన వెంచర్ నిబంధనలు పాటించకుండా నిర్మాణం చేస్తున్నారని ఆ వెంచర్ యజమానిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు కలెక్టర్ హనుమంతరావు ను కోరారు. గురువారం నాడు మోత్కూరుకు వచ్చిన కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వెంచర్ అక్కడ నిర్మాణాలను చేపట్టడంత చుట్టుపక్కల ఉన్న వ్యవసాయదారులు 12 ఎకరాల భూమి మునిగిపోతుందని..దీనితో పాటు 50 మంది ప్లాట్ల యజమానులు వర్షపు నీటి నిల్వ ఉండటంతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల నివాస గృహాల యజమానులు కూడా ఇబ్బంది పడుతున్నానని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ అక్రమ వెంచర్ ను మీరు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కోరారు. కలెక్టర్


వినతి పత్రం అందజేసిన వారిలో అఖిలపక్షం నాయకులు బయ్యని రాజు, పోచం సోమయ్య, ఎస్.డి. జలాల్, అంబోజు రాంమ్మూర్తి , యానాల దామోదర్ రెడ్డి, అన్నెపు వెంకట్, అవిశెట్టి అవిలిమల్లు, అంబటి నర్సయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలను గుర్తింపు రద్దు చేయాలి

**కరపత్రాలు విడుదల చేసిన వామపక్ష విద్యార్థి సంఘాలు**

**మోత్కూరు, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** గత ఏడాది నుంచి మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అక్రమంగా (గుర్తింపు లేకుండా ) నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను గుర్తింపు రద్దు చేసేంతవరకు తమ ఉద్యమాన్ని పోరాటాలు నిర్వహిస్తామని ఏ ఐ.ఎస్.ఎఫ్ , ఎస్. ఎఫ్ ఐ. రాష్ట్ర నాయకులు ఉప్పుల శాంతి కుమార్ , బుర్రు అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం నాడు ఈ మేరకు శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు చేయాలని కోరుతూ అందుకు సంబంచిన కరపత్రాలను ఆ"యా సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది నుంచి



గుర్తింపు లేకుండా నడిపించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా నడుస్తున్న ఈ పాఠశాలపై గతంలో అనేకమార్లు ధర్నాలు, నిరసనలు చేసినపట్టికీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకర మన్నారు. విద్యార్థుల తల్లిండ్రులు ఆలోచించి గుర్తింపు లేని ఈ పాఠశాలలో చేర్పించకూడదన్నారు.
ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ,వెంటనే గుర్తింపు రద్దు చేయాలని శాంతి కుమార్, అనిల్ కుమార్‌లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి చరణ్, జిల్లా రాకేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరిజిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో కోల ఉప్పలయ్య తల్లి కోల లక్ష్మమ్మ అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సెక్రటరీ జనరల్



చుంచు శ్రీనివాస్, బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి,కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,కట్టెకోల చిన యాదయ్య,సయ్యద్ బిక్కు,మహేశ్వరం మధుసూదన్,శ్రీరాముల క్రిష్ణహరి,కట్టెకోల ఇస్తారి,బెజ్జరబోయిన లక్ష్మణ్,కుమ్మరికుంట్ల యాదగిరి,జోగు నరేష్ ,నరుకుడుబిందెల అంజయ్య,చుంచు నర్సయ్య,రంగు మల్లయ్య, చుంచు రాజయ్య,బొంత విగ్నేష్,కోల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పైళ్ల మల్లారెడ్డి వర్ధంతి వేడుకలు

**వలిగొండ, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన సీనియర్ సిపిఎం నాయకులు పైళ్ల మల్లా రెడ్డి 19 వ వర్ధంతి సందర్భంగా గురువారం గ్రామంలోని ఆయన స్థూపం వద్ద మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్య రాణి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లా రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భ ముగా పలువురు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో మల్లా రెడ్డి గ్రామ సర్పంచ్ గా నీతి నిజాయితీగా గ్రామానికి జీవిత కాలం ఎంతో సేవ చేశారని, సుంకిశాల సాంఘిక సంక్షేమ సేవా సమితి పేరుతో అదే గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు పైళ్ల మల్లారెడ్డి సహాయంతో మండలకేంద్రంలో జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణం, గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు.
ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామీ, కొమ్మిడి లక్ష్మా రెడ్డి, ఈర్లపెల్లి నర్సింహా, పైళ్ల గణపతి రెడ్డి, గంటపాక శివ, తుర్కపల్లి సురేందర్, కందాడి సత్తిరెడ్డి, చీరిక శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, చెరుకు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.








# పేద రైతులకు మేలు చేసేందుకే భూభారతి చట్టం

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):**
పేదలు రైతులకు మేలు చేసేందుకే భూభారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి లో జరిగిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . కళ్యాణ లక్ష్మి పథకం కింద 67 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు, 25 మందికి సిఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు . మండలంలోని ఇంద్రియాల గ్రామంలో దళితవాడలో తెల్ల రేషన్ కార్డ్ లబ్ధిదారుడు మొగిలి పాక పుష్ప కుమారుడు అనిల్ ఇంట్లో సన్నబియ్యం అన్నంతో భోజనం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టంలో రైతుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఆధార్ కార్డు మాదిరిగా భూధార్ కార్డు ను ప్రభుత్వం ఇస్తుందని, దీనివల్ల భూముల వివరాలన్నీ తెలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో రైతులకు ఉండే భూముల హ ద్దులతో సహా మ్యాపింగ్ చేసి ఆన్లైన్లో ఉంచడం జరుగుతుందని అన్నారు . యాదాద్రి జిల్లాలో భూదాన్ పోచంపల్లి మండలాన్ని భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తుందని, వచ్చే నెల ఒకటో తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు . భూ భారతి చట్టంలో తాసిల్దార్



నుండి, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్, సి సి ఏ ఎల్ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పించిందని తెలిపారు . భూభారతి చట్టం పగడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు . ఈ చట్టం రైతుల భూములకు రక్షణ కవచంగా పనిచేస్తుందని అన్నారు .మహిళలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆర్టీసీ పెట్రోల్ బంక్ లు ఇచ్చేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు , ఇందిర ఇండ్లు, పెన్షన్లు, డబుల్ బెడ్రూంలు అందజేస్తామని తెలిపారు . ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న సన్న బియ్యం పథకం పేదలకు సంతోషం కలిగిస్తుందని అన్నారు. కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదలకు వరంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఆర్ ఐ గుత్త వెంకట్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ , జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, తడక రమేష్ , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి , పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి , గోరంటి శ్రీనివాస్ రెడ్డి , ఏర్పుల శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో రాపర్తి భాస్కర్, ఎంపీ ఓ మజీద్ , మార్కెట్ డైరెక్టర్లు సుర్వి వెంకటేష్ , రాజిరెడ్డి, అంజిరెడ్డి, దానయ్య, రేణిగుంట లాలయ్య, నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, కాసుల అంజయ్య, టింగిల్ కార్ వెంకటేష్, చింతల శ్రీశైలం, రాజేష్, గుని గంటి వెంకటేష్, కీర్తి సంజీవ, జయ సూర్య, నాయకులు, పార్టీ శ్రేణులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపని దినాలు కుదింపుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెనక్కి తీసుకోవాలి

**మోత్కూరు,ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):** పేదలకు ఉపాధి లక్ష్యంగా 2005 సం..లో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకంలో పని దినాలు తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జి.ఓ.ను వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం నాడు మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో పనుల కోసం వలసలు వెళ్లే వారిని నిలవరించడం కోసం గ్రామీణ ఉపాధి హామీ చట్టం 100 రోజులు పనిని యూపీఏ ప్రభుత్వం గ్యారెంటీ చేసిందని నేడు భా.జ.పా.ప్రభుత్వంఈ 100 రోజుల పని తగ్గింపుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. గిరిజనులు బలహీన వర్గాలకు ఆసరాగా ఉపాది హామీ పథకం ఉంటుందని.. ఈ పథకాన్ని పని దినాలు తగ్గింపుకు గాని ... ఎత్తివేసే కుట్ర ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని...ఆ




నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈఉపాధి హామీ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 1.50 కోట్ల మంది బ్రతుకు జీవనం పోరాటం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, మంత్రులు స్పందించి ఈ పథకాన్ని రద్దు కాకుండా చూడవల్సిన బాధ్యత వారిదేనన్నారు ఉపాది హామీ పని దినాలు కుదింపుకు తీసుకొచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా తమ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ,, సుజాత, ,వసంత, మారెమ్మ, బిక్షం, రమేష్, జానకి, కిష్టయ్య, నర్సయ్య, జనమ్మ, సైదులు రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## పహల్గామ్‌లో పర్యాటకులపై కిరాతకంగా చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి : సి.పి.ఎం డిమాండ్

**మోత్కూరు, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కిరాతక చర్యలను సిపిఎం పార్టీ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.మతం ముసుగులో దాడులకు పాల్పడే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహారించాలన్నారు. మాట్లాడుతూ పహల్గామ్ ఘటన దేశ పౌరులనే కాదు ప్రపంచ దేశాలను సైతం కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.



పర్యాటకులపై దాడి చేయడం ఇది హేయమైన చర్య అని పేర్కొన్నారు.మరణించిన కుటుంబాలకు అన్ని విధాలు ఆదుకోవాలని, గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్ లో ఉగ్రవాద ఘటనలు పునరావృతం కాకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహిళ సంఘా బంధాల సమావేశ ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలో కొరటికల్ గ్రామములో బడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామములోని మహిళా సంఘ బంధం అధ్యక్షురాళ్ళతో నిర్వహించిన సమావేశంలో జడ్పీ హై స్కూల్ కొరటికల్




ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న పాల్గొని మాట్లాడారు, ప్రభుత్వం కల్పించిన డిజి టల్ టీవీలు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ విద్యను వినియోగించుకోవాలని తమ పిల్ల లను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు.ఒత్తిడి లేని విద్య, సామాజిక విలువల తోకూడిన బోధన, ఆరోగ్యకరమైన విశాలమైన తరగతి గదులు , మైదానం ఉన్న ప్రభుత్వ బడిలో ప్రభుత్వము కల్పించే వివిధ ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఫక్కిరయ్య, మండల సంఘా బంధం అధ్యక్షురాలు మొలుగురి లక్ష్మీ, ఉపాధ్యాయులు స్వామి, రవి,వరప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం, నామాల రాజు వెలుగు వెంకన్న,లు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడిగా సిల్వేరు సత్తయ్య ఎన్నిక

**రామన్నపేట,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**
ఆలేరులో గురువారం జరిగిన తెలంగాణ పాల ఉత్పత్తిదారుల రాష్ట్ర సదస్సులో యాదాద్రి భువనగిరి జిల్లా పాల ఉత్పత్తిదారుల కమిటికి ఎన్నుకోవడం జరిగింది.రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన పాల సంఘం సొసైటీ మాజీ చైర్మెన్ సిల్వేరు సత్తయ్య పాల ఉత్పత్తిదారుల జిల్లా కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యలపై పోరాడేందుకు కృషి చేస్తానని, మథర్ డైరీ లో పెండింగ్ లో ఉన్న పాల బిల్లులు చెల్లించాలని, సంస్థ ఆస్తులు కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు.కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైనా సిల్వేరు సత్తయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 24/04/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 20,09,039/-**

**శ్రీ స్వామి వారికి 1640 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 82,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,59,500/- |
| కైంకర్యములు | - | 600/- |
| సుప్రభాతం. | - | 3900/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,72,800/- |
| వ్రతాలు | - | 1,78,400/- |
| వాహన పూజలు | - | 10,800/- |
| VIP దర్శనం | - | 1,80,000/- |
| ప్రచారశాఖ | - | 14,500/- |
| పాతగుట్ట | - | 25,670/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,36,500/- |
| యాదఋషి నిలయం | - | 54,420/- |
| సువర్ణ పుష్పార్చన | - | 52,432/- |
| శివాలయం | - | 7,000/- |
| శాశ్వత పూజలు. | - | 55,000/- |
| పుష్కరణి | - | 1000/- |
| ప్రసాదవిక్రయం | - | 7,13,660/- |
| లాకర్స్ | - | 200/- |
| అన్నదానం | - | 21,019/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |








## 27 న వరంగల్ సభతోనే బా.రా.స.శక్తి చూపిస్తాం

**మోత్కూరు, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):**

ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి జరిగే బహిరంగ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు బా.రా.స. శక్తి ఏమిటో చూపిస్తామని బా.రా.స మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ అన్నారు. గురువారం నాడు మోత్కూరు మండలం పనక బండ గ్రామంలో బా.రా.స. గ్రామశాఖ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజతోత్సవ సభ కేవలం ఆత్మీయ సమావేశం కాదని ఇది బా.రా.స.పార్టీ 25 ప్రజా పరిరక్షణ యాత్రకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, పోన్నెబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్పి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్ గాంలో హిందూ యాత్రికులను కిరాతకంగా చంపినందుకు తీవ్రవాదుల దాడిని నిరసిస్తూ విహెచ్పి బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నాయకులు భూదాన్ పోచంపల్లి లో గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నేతాజీ చౌరస్తా నుండి




అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్ల దుర్వాసులు, సుర్కంటి రంగారెడ్డి, చిక్క కృష్ణ,మేకల చొక్కా రెడ్డి, డబ్బికార్ సహే ష్, మిరియాల వెంకటేశం , విడం చక్రపాణి , పొట్ట బత్తిని బాల నరసింహ , దోర్నాల గణేష్ , కటకం తుకారాం , గంజి బసవలింగం , బడుగు మహేష్, ఆంజనేయులు, నాగేశ్వర్ అశోక్ , వెంకటేష్ లక్ష్మీనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**భువనగిరి,ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):**


జమ్ము కాశ్మీర్ లో పహల్గామ లో ఉగ్రవాద దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మరణించిన వారి ఆత్మ శాంతించాలని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదం నశించాలని, ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని కోరుతూ ఉగ్రవాద దాడిలో అమాయక ప్రజలు మరణించడానికి కారణమైన ఉగ్ర వాదులను వెంటనే శిక్షించాలని కోరుతూ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి




అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏ వీ కిరణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కాజా అజీముద్దీన్ నాయకులు ఇటబోయిన గోపాల్ , తుమ్మల పాండు, ఎగ్బాల్ చౌదరి, ఖాజం, సుధగాని రాజు, తాడూరి బిక్షపతి, బర్రె రమేష్, ఇస్మాయిల్, ఆమెర్ నరసింహారెడ్డి, నాగరాజు, ఇండ్ల శ్రీను సూరజ్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సంజీవ రెడ్డి

**మోటకొండూరు, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని తెర్యాల గ్రామనికి చెందిన మోటే లక్ష్మి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూ,,ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి . ఈ కార్యక్రమంలో తన వెంట తెర్యాల



గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పంజల రాజు ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బొంగు పుల్లయ్య,వాకిటి విమల,ఇరుకుల సునీత, నల్ల యాదగిరి,భూరెడ్డి సుధాకర్ రెడ్డి,మంత్రి శంకరయ్య,పంజల రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి సర్వే

- **ప్రత్యక్షంగా సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్**
- **అర్హులను గుర్తిస్తున్న అధికారులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకి సంబందించిన సర్వే ముమ్మరంగా సాగుతున్నాయి. ఎన్నారం గ్రామంలో రామన్నపేట ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ ఇందిరమ్మ ఇంటి సర్వేలో పాల్గొని నిజమైన అర్హులను గుర్తించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఎవరు కూడా కంగారు పడవద్దని దాపాల వారీగా ప్రతి ఒక్క అర్హులైన వారికి ఇండ్లు ప్రభుత్వం తరపున కట్టిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఎన్నారం గ్రామంలో తానే ప్రత్యేకంగా పర్యటించి నిజమైన నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## పూలే అంబేద్కర్ జన జాతర సభను జయప్రదం చేయాలి

**కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్**

**గట్టుప్పల, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):**

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని 28 న నల్గొండ లో పూలే అంబేద్కర్ జన జాతర సభను జయప్రదం చెయ్యాలని కెవిపిఎస్ రాష్ట్ర సభ్యులు బొట్టు



శివకుమార్ కోరారు. పూలె అంబేద్కర్ జన జాతర సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారూ . జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీ నర్ తలారి సాయిలు, బొట్టరవి, ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ అచ్చినా శ్రీనివాసులు , వల్లూరు రాజు, బిజిలి శివ, వల్లూరి నరేష్ , అచ్చిన రాములు, పబ్బు లింగస్వామి, కట్ట స్వామి, కట్ట యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## న్యాయవాదులకు అమైండ్మెంట్ బిల్లు 2025 రద్దు చేయాలని బుక్లెట్ ఆవిష్కరించిన సూదగాని శ్రీహరి

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):** న్యాయవాదుల రక్షణ బిల్లు 2025 రద్దు చేయాలని గురువారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు )యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి అన్నారు. అమెండ్మెంట్ బిల్లు 2025 న్యాయవాదులకు నష్టం కలిగించే వాటిన్నిటిని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర కమిటీ బుక్లెట్లు రూపంలో తీసుకురావడం జరిగిందని తెలిపారు .ఆ బుక్లెట్లను ఆవిష్కరించడం జరిగింది అనంతరం, ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ,అనంతు నాగ్ జిల్లా లో పహలగంలోని బైరసు మైదానంలో 26 మంది హిందూ మతస్తులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాల్పులు జరిపి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ యాదాద్రి కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించడం జరిగిందన్నారు. న్యాయవాదులపై దేశంలో ప్రతి




రోజూ ఏదో కోర్టు న్యాయవాదుపై దాడులు జరుగుతున్నయన్నారు ప్రభుత్వ రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. న్యాయవాదుల వృత్తి మనుగడకు ఇబ్బంది కలిగించే న్యాయవాద అమెండ్మెంట్ బిల్లు 2025 ను రద్దు చేయాలని కోరారు . ఈ మధ్యకాలంలో భారతదేశం లోపట ఏదో ఒక ప్రాంతంలోని కోర్టులలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అదేవిధంగా న్యాయవాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెంట రమేష్, జనరల్ సెక్రెటరీ ఐరేని కృష్ణ , ట్రెజరర్ దండబోయిన గణేష్ యాదవ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ నెంబర్ బి .రేణుక. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సారాశి సంతోష , బొందుగుల నవిత, ఎరుకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఈనెల 28న చలో కలెక్టరేట్

**సిపిఎం పాదయాత్ర మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ పిలుపు**

**మోటకొండూరు,ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):**

మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28న జరిగే సిపిఎం పార్టీ పాదయాత్ర సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయ0 నుండి పెద్ద ఎత్తున మహాధర్నను కలెక్టరేట్ ముందు జయప్రదం చేయాలని కరపత్రాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మరియు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విడుదల చేసి మాట్లాడుతూ పాలకులు మారుతున్నారు కానీ పాలనా తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో చేపట్టవలసిన సమస్యలను ఏళ్ల తరబడి నాన్చుతున్నారని జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా ఉన్నదని బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదని ప్రజా ఆందోళనల వల్ల మంజూరైన ధర్మారెడ్డి పల్లి పిల్లాయి పల్లి పునాది గాని కాల్వ పనులు ఎంత కాలానికి పూర్తి అవుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కాలువలు తవ్వి ఏళ్లు గడిచిన నీళ్లు ఎందుకు పారడం లేదని షామీర్పేట ను రిజర్వాయర్ చేసి బొమ్మలరామారం తుర్కపల్లి భువనగిరి ప్రాంతాలకు నీరిస్తామని ఏళ్ల తరబడి పోరాడిన పాలకులను ఏమని సంబోధించాలని పెండింగ్ సమస్యలు కారణం నిర్లక్ష్యమేనని అన్నారు జిల్లాలో పలుచోట్ల భూ సమస్యలు ఉన్నాయని గత 10 సం౹౹వరాలుగా ఏ ఒక్కరికి ఇంటి



స్థలాలు ఇవ్వలేదు ఇంటి స్థలాల కోసం ప్రజలు ఆందోళనల బాట పడితే సానుకూలంగా వివరించకుండా పోలీసుల బెదిరింపులు అరెస్టులు చేస్తున్నారని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అతీగతి లేక మూలుగుచున్నవని కొన్ని గ్రామాల్లో రేషన్ షాపులకు దూరంగా వెళ్లలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలలో లింకు రోడ్లు అంతర్గత రోడ్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లాలో సరైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని సిపిఎం పార్టీ పిలుపు అందుకొని ప్రజలు పెద్ద ఎత్తున ఈ మహా దర్నాను జయప్రదం చేయాల్సిందిగా కోరారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు మద్దెల రాజయ్య సిరిపంగి స్వామి రచ్చ గోవర్ధన్ వేముల బిక్షం గాజుల ఆంజనేయులు పల్సం స్వామి రాగిరి కిష్టయ్య సీసా శ్రీనివాస్ వడ్డే బోయిన మహేందర్ చెరుకు అనిల్ మొగిలిపాక నరసింహ మల్లేష్ కొల్లూరి ఐలయ్య తాడబోయిన యాదయ్య నరసింహ బందెల పోచయ్య వరప్రసాద్ నాగరాజు బోగారం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధరణి కష్టాలు తొలగించేందుకే భూభారతి చట్టం అమలుకు ప్రభుత్వం శ్రీకారం : ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):**

రాష్ట్రంలో వివాద రహిత భూ విధానం తేవాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం నాడు మోత్కూరు లోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ ధరణిలో తప్పిదాలు జరిగితే రెవిన్యూ అధికారులు వాటిని సరిచేయడానికి కూడా అధికారం లేకుండా గత పాలకులు చట్టాలు చేశారని ఆరోపించారు. అన్నం పెట్టే రైతన్నలకు లాభం చేయడమే భూభారతి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దొరల పాలనలో రెవెన్యూ చట్టాలను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ధరణి పోర్టల్ తెచ్చారని ఆరోపించారు ధరణి వల్ల నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఎంతోమంది తమ భూములు పట్టాలు కాకపోవడంతో ఇబ్బందులు పడి కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. ధరణి కష్టాలను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారత్ చట్టాన్ని అమలుకు తీసుకొచ్చారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధరణిలో నష్టపోయిన రైతులంతా భూభారతి చట్టం ద్వారా తమ సమస్యలు తహాశీల్దార్ లలో పరిష్కరించుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం. ఉపేందర్, ఎం.పీ.డీ.వో. బాలాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి , జిల్లా నాయకులు గుర్రం



లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, లోక్ సత్తా జిల్లా ఉపాధ్యక్షులు తీపిరెడ్డి సోమిరెడ్డి,, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ సమీర్, పోచం జగన్నాథం, వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గోన్నారు.

## పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి. షానూర్ బాబా డిమాండ్**

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 24 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించి,వారి ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

జమ్మూ కాశ్మీర్ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు చెన్నయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

గట్టుప్పల, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య): ప్రభుత్వం తీసుకోచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గట్టుప్పల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన భూ భారతి 2025 పై ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని మాట్లాడారు ధరణి లో గుర్తించిన లోపాలన్నింటిని భూ భారతి ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కారణంగా భూ సమస్యలు తలెత్తాయని వాటిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. రైతులందరికీ భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి,తాసిల్దార్ కే రాములు, ఎంపీడీవో జూలకంటి మాధవరెడ్డి, ఆర్ ఐ సురేష్ , మండల స్పెషల్ ఆఫీసర్ బిరప్ప వ్యవసాయ అధికారి రేవతి . సెక్రెటరీ షఫి రెవిన్యూ శాఖ అధికారులు. రైతులు. మాజీ ప్రజాప్రతినిలు పాల్గొన్నారు.

## రజతోత్సవ బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి

గట్టుప్పల, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):



బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తయినందున ఈనెల 27 న వరంగల్ లో బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరిగే సత్తయ్య కోరారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందని తెలిపారు. కెసిఆర్ గారు పది సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. వరంగల్ సభకు గట్టుపల మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లి విజయవంతం చేయాలని కోరారు

## భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం

నల్లగొండ రూరల్,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):

గర్భిణీ స్త్రీలు సరైన పోషకాలతో కూడిన, సమతులాహారం తీసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకువాలని, భారత ఆహార సంస్థ నల్గొండ సీనియర్ అధికారి కృష్ణవేణి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షంలో భాగంగా, రామగిరి లోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహార కిట్లు పంపిణీ చేసి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ద్వారా పీఎం పోషణ్ లో




భాగంగా పంపిణీ చేస్తోన్న బలవర్ధక బియ్యం ద్వారా సూక్ష్మ పోషక లోపాలను నివారించ వచ్చున్నారు. అనంతరం పిల్లలకు పళ్లు , ఇతర తినుబండారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు ఆదిమల్ల శంకర్, ఉద్యోగులు సునంద , సతీష్ రెడ్డి , అంగన్వాడీ కేంద్ర నిర్వాహకురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కళ్యాణదుర్గం,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):

కంబదూరు మండల కేంద్రం లోని మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు పంచాయతీ రాజ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక ఎంపిడిఓ గూడెన్న ఆధ్వర్యంలో గురువారం జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఎంపిడిఓ గూడెన్న ,ఏఓ తిప్పయ్య లు మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న స్వరాజ్యం సిద్ధించడానికోసం పంచాయతీ రాజ్ వ్యవస్థ ను కేంద్ర




ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అన్నారు.. పంచాయతీ రాజ్ శాఖలో గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ అనే మూడంచెల కల్గిన స్థానిక సంస్థలు కీలకపాత్ర పోషిస్తాయని వారు అన్నారు.గ్రామాల అభివృద్ధి వికేంద్రీకరణ కోసం పంచాయతీ శాఖ ఎంతో తోడ్పాటు నిచ్చిందని అన్నారు.పల్లెలు దేశాభివృద్ధిలో కీలకం కనుక స్థానిక సంస్థలు క్షేత్ర స్థాయిలో బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పన కు పంచాయతీ రాజ్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, కనుక కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ శాఖ ద్వారా రాబడిన నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం కాకుండా కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని వారు ఈ సందర్భంగా అన్నారు.ఇందులో ఉపాధి,సచివాలయ ,ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్

- వీరి వద్ద నుండి 25,000 విలువగల 2400 స్పాస్మో టాబ్లెట్స్, ఒక బైక్, 22,000 నగదు, రెండు సెల్ ఫోన్లు, షాప్ లైసెన్స్ డాక్యుమెంట్స్ స్వాధీనం.
- మెడికల్ షాప్ నిర్వాహకులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్స్ అమ్మితే షాప్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు
- నల్లగొండ డి.ఎస్.పి కె శివరాం రెడ్డి

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):

నల్లగొండ జిల్లాను డ్రగ్స్ మరియు గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో,గౌరవ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది యువతకు డ్రగ్స్ మరియు గంజాయి తీసుకోవడం వలన జరిగే అనర్థాల పై వివరిస్తూ అవగాహన కల్పించడం, డ్రగ్స్ అలవాటు పడిన యువతకు రిహాబిలిటేషన్ మరియు వైద్యసహాయం కూడా అందించి వారిని తిరిగి మామూలు వ్యక్తుల్లాగా మార్చడం జరిగింది. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ గంజాయి మరియు డ్రగ్స్ పట్ల సమాచారం ఇవ్వడం చాలా కీలక పరిణామం. అయితే కొంతమంది యువత డ్రగ్స్ కి బానిసై, తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపించి నేరాలకురిపాల్పడుతున్నారు.

23/04/2025 రోజు ఉదయం 11 గంటల సమయంలో మునుగోడు రోడ్ లో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై సందీప్ రెడ్డి మరియు అతని సిబ్బంది మునుగోడు రోడ్డులో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బైక్ పై బ్యాగుతో ఉండగా, అతన్ని పట్టుబడి చేసి విచారించగా, అతని పేరు మమ్మద్ ఖాజా వసీముద్దీన్‌ఏ వసీం అక్రం(A1), వయసు 38, వృత్తి. బిజినెస్. r/o. అక్కచెల్మ గత కొంతకాలంగా స్పాస్మో టాబ్లెట్స్ సేవిస్తూ వాటికి బానిసై, ఈజీగా డబ్బులు సంపాదించాలని వసీం, అతని






స్నేహితులైన A2 –కాజా షోయబ్ r/o. అక్కచెల్మ మరియు A3 – అమేర్ r/o. అక్కచెల్మ( ఇద్దరు పరారీలో ఉన్నారు) నల్గొండ చుట్టు పక్కల మెడికల్ షాపులలో ఇట్టి టాబ్లెట్స్ అమ్మట్లేదని, పోలీసు వారికి ఇక్కడ నిఘా ఉంటుందని, ఆరు నెలల నుండి పిడుగురాళ్ల లోని ఛాయా మెడికల్ షాప్ నిర్వాహకుడైన A4 –మణిదీప్ దగ్గరికి బైక్‌పై వెళ్లి ఒక షీటును వంద రూపాయలకు కొని, అట్టి టాబ్లెట్స్‌ను వినియోగిస్తూ, మరియు అవసరం ఉన్నవారికి 180 రూపాయలకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తూ ఉన్నారు.

ఇదే క్రమంలో మమ్మద్ వసీముద్దీన్ 288 టాబ్లెట్స్ షీట్స్ తీసుకుని, అవసరం ఉన్నవారికి అమ్ముదామని వెళుతూ ఉండగా పట్టుబడడం జరిగింది. ఇతడిని తీసుకొని గురజాలలోనే మెడికల్ షాప్ నిర్వాహకుడైన మణి దీపిని పట్టుబడి చేసి, అతని వద్ద నుండి 15 షీట్స్, సెల్ ఫోన్, షాపు డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అలాగే పట్టుబడిన వసీముద్దీన్ మరియు మణిదీప్ లను కోర్టుకు జ్యుడీషియల్ రిమాండ్ కి పంపిస్తూ, సీజ్ చేసిన టాబ్లెట్స్, బైక్, నగదు, సెల్ ఫోన్లను కోర్టుకు సమర్పించడం జరిగింది.

**నిందితుల వివరాలు.**

A1 – మహ్మద్ ఖాజా వసీముద్దిన్ అలియాస్ వసీం అక్రం వయసు 38 , వృత్తి. బిజినెస్ నివాసం.అక్కచెల్మ, నల్గొండ

A2 – ఖాజా షోయబ్ r/o. అక్కచెల్మ, నల్గొండ ( పరారీ)

A3- షేక్ అమేర్ r/o. అక్కచెల్మ, నల్గొండ ( పరారీ)

A4- కొప్పుర వారి యశ్వంత్ మణిదీప్ s/o. శ్రీనివాస రావు, 29, వృత్తి. బిజినెస్ r/o. పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా.

మెడికల్ షాప్ నిర్వాహకులు, ఎట్టి పరిస్థితులలో కూడా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి టాబ్లెట్స్ అమ్మరాదని, ఒకవేళ అధిక డబ్బులు సంపాదించాలని లక్ష్యంతో అమ్మినట్లయితే తప్పకుండా జైలుకి వెళ్ళడం మరియు షాప్ లైసెన్స్ రద్దు చేయడం ఖాయమని హెచ్చరిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో మెడికల్ షాప్ వాళ్ళందరూ కూడా భాగస్వామ్యం అవుతూ, వారి వంతు బాధ్యతగా ఎవరైనా యువత అనుమానాస్పదంగా ఇట్టి టాబ్లెట్స్ గురించి వచ్చినట్లయితే వెంటనే 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలని సూచించారు.

ఇట్టి కేసులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సైలు శంకర్, సందీప్ రెడ్డి, కానిస్టేబుల్స్ రబ్బాని వెంకటనారాయణ, కిరణ్, షకీల్, శ్రీకాంత్, సైదుల్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

# ప్రొసీడింగ్స్ ఇస్తారా..? ఆక్రమింప చేయాలా..?

**- 4వ రోజు దీక్షలో నర్సిరెడ్డి**

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):

నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇస్తారా ?? పేదలచే ఆక్రమింప చేయమంటారా ?? అని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి ప్రశ్నించారు. గురువారం నాలుగో రోజు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల దీక్షలు నాల్గవ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. లాటరీ ద్వారా ఎంపిక చేసి నేటికి 25 నెలలు అవుతుందని, ప్రతి లబ్ధిదారుడు నెలకు 4000 ఇంటి వద్ద కడుతున్నారని, ఇప్పటికి లక్ష రూపాయలు లబ్ధిదారుడు నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం కల్పించే మౌలిక సదుపాయాల కోసం ఏళ్లు గడుస్తున్న పనులు ప్రారంభం కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే లాటరీ ద్వారా ఎన్నికైనా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని




డిమాండ్ చేశారు. ఐదుసార్లు నల్గొండ ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి గుంట భూమి కొని పంచిన పరిస్థితి లేదని అన్నారు. ఇల్లు లేని పేదల పట్ల మంత్రి వైఖరి ఇదే నిదర్శనం అని అన్నారు. ప్రజా పాలన అంటూ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వేలాదిమంది ఇండ్లు లేని పేదలు దరఖాస్తులు చేసుకుంటే వారి పట్ల మీ వైకరింటో స్పష్టం చేయాలని అన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. పేదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, పట్టణంలో ఇంటి అద్దెలు కట్టలేక ఇబ్బంది పడుతున్న పేదలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కాలయాపన చేస్తూ, ఇల్లు స్వాధీనపరచకుండా వ్యవహరించడం సరికాదని అన్నారు. శుక్రవారం ముగింపుగా తాసిల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని, లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఈ దీక్షలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ ఆవుట రవీందర్, పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, గంజి నాగరాజు, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, సలివోజు సైదాచారి, లబ్ధిదారులు కే ప్రశాంతి, నాగలక్ష్మి, ఎస్కే లతీఫ్, సిరాజుద్దీన్, వెంకటేశం, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

# ఈదులూరు, పందెనపల్లి గ్రామాలలోని ఐకెపి సెంటర్లలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలి

- ఐకెపి సెంటర్స్‌లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- ఈదులూరు, పందెనపల్లి ఐకెపి సెంటర్స్ లో అక్రమాలను అరికట్టాలి
- ధర్నా నిర్వహించిన అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏ.ఐ.కె.ఎమ్.ఎస్)

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):

కట్టంగూరు మండల పరిధిలో ఈదులూరు, పందెనపల్లి గ్రామాల లోని ఐకెపి సెంటర్లలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అఖిల భారత రైతు- కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) జిల్లా నాయకులు గజ్జి రవి, బూరుగు సత్తయ్యలు డిమాండ్ చేశారు. గురువారం ఈదులూరు ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించారు. కాంటాలో తప్పుడు లెక్కలు చూపిస్తూ, కింటాకు మూడు కేజీల చొప్పున ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నారని గమనించి, స్థానిక



రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీనితో ఎమ్మార్వో స్పందించి ధాన్యం కొనుగోలు వద్దకు వచ్చి రైతులు, రైతు-కూలీ సంఘం ప్రతినిధులతో చర్చించారు. ఐకెపి సెంటర్లో జరుగుతున్న అక్రమాలను గుర్తించి నూతన కాంటాను ఏర్పాటు చేశాడు. గత శనివారం లోపు ధాన్యం అమ్మిన రైతులందరికీ న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు రైతు-కూలి సంఘ ప్రతినిధులు ధర్నాను విరమించారు.

ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు గజ్జి రవి, బూరుగు సత్తయ్యలు పాల్గొని మాట్లాడుతూ..ఆరుగాలం కష్టపడి రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు సెంటర్కు తీసుకొస్తే, దళారుల చేతిలో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు కాంటాల ద్వారా జిల్లా వ్యాప్తంగా రైతులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఈదులూరు, పందనపల్లి ఐకెపి సెంటర్లో అక్రమాలకు పాల్పడుతున్న మహిళా సంఘాల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోగా, కనీస మద్దతు ధర ఇవ్వడం లేదని దీంతో రైతు అప్పులపాలవుతున్నాడని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఐకెపి సెంటర్లను అధికారులు తక్షణమే తనిఖీ నిర్వహించాలని, అక్రమా ర్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మాధవ రెడ్డి, తిరుమలేష్, దాసరి రాములు, గజ్జి నాగరాజు, గజ్జి సింహాద్రి, చింతల శంకర్, యలమైన సత్తయ్యలతో పాటు సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడులపై సమగ్ర విచారణ జరపాలి

**దోషులను కఠినంగా శిక్షించాలి**

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):



పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు అమానుషంగా చంపడాన్న ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి తీవ్రంగా ఖండించారు, మృతులకి నివాళులర్పించారు, ఉగ్రవాదులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ... జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించ డానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు. మిల్ట్రీ దుస్తుల్లో ఉగ్రవాదులు వచ్చారని కథనాలు వెలువడుతున్నాయని, ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తులు తప్పుడు ప్రచారాలు విస్తృతంగా చేస్తున్నాయి. ఉగ్రదాడులను దేశంలోని ముస్లింలను దోషులుగా చిత్రించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇది ఎంత మాత్రం సరైనది కాదు. గత పది సంవత్సరాలుగా బిజెపి ఉగ్రవాదాన్ని నిర్మూలించామని చెప్పుకుంటున్న గొప్పల డొల్లతనం బయటపడిందని విమర్శించారు. పహల్గామ్ ఉగ్రదాడులలో ప్రభుత్వ భద్రతా వైఫల్యాలకు కేంద్రం బాధ్యత వహించాలని అన్నారు. మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు.

దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలో మత విద్వేషం రెచ్చగొడుతున్న మతోన్మాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

# ఉగ్రవాదుల చర్య హేయనీయం...

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):

జమ్ము కాశ్మీర్ పెహల్గాం లో పర్యాటకులపై కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు హరించిన ఉగ్రవాదుల దాడిని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామనీ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస్ చారి పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. మతం పేరుతో చేసే ఉన్మాద చర్యలు మానవాళికి ప్రమాదకరం, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని అణచివేయాలని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు.

కాశ్మీర్ లోని పెహల్గాం లో ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా ఈరోజు,రేపు (25,26) జిల్లా వ్యాప్తంగా టీఎస్ యుటిఎఫ్ క్యాడర్ క్యాండిల్ మార్చ్, ర్యాలీలు నిర్వహించాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి, పెరుమాళ్ళ వెంకటేశం లు పిలుపునిచ్చారు.



## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన గార్లపాటి శివ

**క్రీడాకారుడిని శాలువాతో ఘనంగా సన్మానించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):

ఈనెల 25వ తేదీ నుండి మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలుర జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు అనుముల మండలం కట్టోరి అన్నారం గ్రామానికి చెందిన గార్లపాటి శివ ఎన్నికైనాడని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. గార్లపాటి శివ అనుముల గురుకుల పాం శాలలో 8వ తరగతి చదువుతూ చండూర్ గురుకుల ఫుట్బాల్ అకాడమీనందు స్థానం సంపాదించుకొని అకాడమీ కోచ్ బోడ లింగయ్య నాయక్ ఆధ్వర్యంలో గత 3 సంవత్సరాలుగా నిరంతరం శిక్షణ పొందుతూ గత నెల గద్వాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యున్నత క్రీడా ప్రతిఫలం కనపరచడం ద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైన తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# బైక్‌ను ఢీకొట్టిన డీసీఎం

## భార్య మృతి, భర్తకు గాయాలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం లోని రెడ్డిబావి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం బైకును డీసీఎం ఢీ కొట్టిన ప్రమాదంలో భార్య మరణించగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయని ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం చిట్యాల మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన కొండే జంగయ్య (42) అతని భార్య హైమావతి (37) బైక్ పై ఏపూరు గ్రామం నుండి చౌటుప్పల్ లో జరిగే బంధువు అంత్యక్రియల కార్యక్రమానికి వస్తుండగా మార్గమధ్యలో రెడ్డిబావి గ్రామం దగ్గరికి రాగానే వెనక నుండి వేగంగా, అజాగ్రత్తగా వచ్చిన డీసీఎం వాహనం బైకును వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో బైక్ అదుపుతప్పి కింద పడిపోగా బైక్ పై నుంచి భార్యాభర్తలు ఇద్దరు రోడ్డుపై కింద పడిపోయరు. భార్య హైమావతి తలకు, శరీర భాగాలకు బలమైన రక్త గాయాలు కాగా, భర్త కుడి చేతికి, కుడికాలకు గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని వెంటనే చుట్టుపక్కల వారి సాయంతో అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ ఆమెను పరీక్షించి అప్పటికే ఆమె మరణించినట్లుగా నిర్ధారించాడు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.

# 6వ రోజు నిరవధిక సమ్మెలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**సంగారెడ్డి, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్ల స్థానాలకు ప్రత్యామ్నయమంగా ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నతమైన సేవలు అందిస్తూ, నాణ్యమైన విద్యను విద్యార్థులకు బోధించి, వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను విశ్వ విద్యాలయల లో ఖాళీగా వున్న స్థానాలలో రెగ్యులరెట్కజ్ చేయాలని ప్రభుత్వానికి





విజ్ఞప్తి చేశారు..తాము చేస్తున్న ఈ ఉద్యమం వెట్టి చాకిరి నుండి విముక్తి పొందాలన్న ఆశయంతో కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను బేసిక్స్ డి ఎ హెచ్ ఆర్ ఎ 3% పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మె కు మద్దత్తు తెలుపుతున్న సంగారెడ్డి జిల్లా డిటిఎఫ్ నాయకులు వినోద్,సంగమేశ్వర్ పూర్తి మద్దతు తెలియజేశారు.

# లెప్రసీ కాలనీలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 14 వ ఆరాధన ఉత్సవం సందర్భంగా హైదరాబాద్ మణికొండ కు చెందిన శ్రీ శారద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పానగల్ సమీపంలోని అంబేద్కర్ కాలనీ, లెప్రసీ కాలనీ కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పి శారద మాట్లాడుతూ.. తమ ట్రస్టు ద్వారా పేదలకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ



ముందుంటుందని అన్నారు. ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు చేశామని, హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాలలో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని అన్నారు. లెప్రసీ కాలనీలో సుమారు 60 వేల రూపాయలతో 35 కుటుంబాలకు బియ్యం ఇతర సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు చలసాని శ్రీలక్ష్మి, పరిమళ, శైలజ, గోపీనాథ్, ఉపేంద్ర, వంశీ, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.


# ఆకుపచ్చ పరదా నీడన సేద తీరుతున్న వాహనదారులు

## అధికారుల ఐడియా అదుర్స్ అంటున్న వాహనదారులు

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ అధికారులు వాహనదారుల ఎండ సమస్యకు చెక్ పెట్టారు. ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహన దారుల నిముషం పాటు ఆగాల్సి వస్తుంది, మధ్యాహ్నం భానుడి



ప్రతాపానికి తట్టుకునేందుకు హైద్రాబాద్ రోడ్డు నాగర్జున డిగ్రీ కాలేజీ ముందు ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర అధికారులు ఆకుపచ్చ పరద ఏర్పాటు చేశారు. నిప్పులు చెరిగే ఎండలో నిముషం పాటు వాహనాధారులు ఆకుపచ్చ పరద క్రింద చల్లగా సేదతీరుతున్నారు. ప్రతి సిగ్నల్ వద్ద ఇలాంటి పరదాలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.





# మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

**చౌటుప్పల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, డైరెక్టర్లు గౌస్ ఖాన్, శ్రీకాంత్ గౌడ్ లను గురువారం కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తూర్పునూరి శ్రీకాంత్ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లం సత్యం, మునుగోడు నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ కె జానీబాబు, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు యాదవ్, చౌటుప్పల్ మున్సిపాలిటీ 16వ వార్డు అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానం

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రాసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ లను, అలాగే ఇటీవల పదవి విరమణ పొందిన ఎం వి చారీ ని, బార్ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నికైన బాల్యం వెంకటాచలపతి లను గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్, అధ్యక్షులు గ్యార కిష్టయ్య, గౌరవ సలహాదారులు దొడ్డి రాములు, డైరెక్టర్ బోడిగే ప్రభాకర్, కురుమిద్దె గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రముకల దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేసిన ముస్లిం సోదరులు

**చౌటుప్పల్,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్ పహా ల్గాంలో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ గురువారం రాత్రి చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారుగడ్డ నుండి జాతీయ రహదారి వరకు ముస్లిం, మైనారిటీ సోదరులు కోవత్తులతో ర్యాలీతీసి నిరసన వ్యక్తం చేశారు. అమరులకు మద్దతుగా పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహ ల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రశాం తంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో మతం ముసుగులో దాడి చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, షాదీ ఖానా చైర్మన్ కరీం, వహీద్, కమురు, చాంద్ పాషా, అజ్జు, సయ్యద్ ఖదీర్, ఖదీర్ షేక్, ఇమామ్ కమ్రుద్దీన్, ఖలీల్, రహీం, సయ్యద్ అలీ, సమీర్, హర్షద్ తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.





# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానం

**భువనగిరి టౌన్ ,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ సిఐటియు కార్యాలయం, భువనగిరిలో జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాల జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో BRTU జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ ,జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి యండి ఇమ్రాన్ ,టి యన్ టి యు సి రాష్ట్ర నాయకులు రేగు బాలనర్సింహ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తీసుకొచ్చి కార్మికులను కట్టు ఆధునిక బానిసత్వంలోకి నెట్టే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు.

కార్మిక హక్కుల సంక్షేమాన్ని విస్మరించి 2025 -26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని నేటికి 16 లక్షల 35 వేల కోట్ల రాయితీలు ఇచ్చారని , సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని విమర్శించారు.

ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుక కొట్టేందుకు భారత




రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలియజేశారు.

జిల్లాలోసంఘటిత ,అసంఘటిత,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు ,ఉద్యోగులందరూ మే 20 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఈ సదస్సులో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఏఐటీసీయు జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు , టి యన్ టి యు సి రాష్ట్ర నాయకులు రేగు బాలనర్సింహా లు అధ్యక్షత వహించారు.

ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,జిల్లా



సహాయ కార్యదర్శి మాయ కృష్ణ , , గణపతిరెడ్డి , పొట్ట యాదమ్మ ,పోతరాజు జహంగీర్ ,మంచాల మధు ,చెక్క రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి , దేవేందర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శిగన్నెబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు శ్యామల శోభన్ బాబు, పబ్బాల శ్రీరాములు BRTU జిల్లా నాయకులు సట్ట విజయ్, కుక్క నరేష్, మైలారం వెంకటేష్, లారీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాతరాజు లింగస్వామి, ఐయన్‌టియుసి నాయకులు మంత్రి నరసింహ , పెంట సత్యనారాయణ, కోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీరాజ్ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుంది

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ సర్పంచులకు పెండింగ్లో లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు. సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాలను తూట్లు పొడుస్తుందని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం నర గడుస్తున్నా తమకు ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు..బిల్లును అడిగితే అరెస్టు చేస్తున్నారని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు.

గత ప్రభుత్వంలో మీరు పనులు చేశారని బిల్లులు ఇవ్వకుండా కక్షపూరితంగా పెండింగ్ పపెట్టారని ఆరోపించారు. తాము సర్పంచ్ గా ఉన్నప్పుడు భారతదేశంలో అత్యధికంగా తెలంగాణలోనే అభివృద్ధి చేశామనే తమకు ఖ్యాతి లభించిందన్నారు. దీనికిగాను అనేక అవార్డులు వచ్చాయని వివరించారు. తమకు రావలసిన బకాయిలు చెల్లించాలని ఆందోళనలు చేసిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. తాము ప్రజా కోసం తమ సొంత డబ్బులు ఖర్చు




పెట్టి అభివృద్ధి చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో అనే అభివృద్ధి చేశామని, హరిత విప్లవాన్ని చెప్పటం, పెండింగ్ లో ఉన్న 600 కోట్లను వెంటనే చెల్లించాలని. అన్నారు. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి,బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్న ప్రభుత్వం తమ పెండింగ్ బిల్లులు మాత్రం చెల్లించడం లేదని ఆరోపించారు. చనిపోయిన సర్పంచుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపర్యాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్నిమరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అక్షయ తృతీయ వేగా జ్యువెలర్స్ ఫెస్టివల్

**హైదరాబాద్,ఏప్రిల్ 24 (వార్తా వేదిక సూర్య):** అక్షయ తృతీయ ను పురస్కరించుకొని జూబ్లీ హిల్స్ లోని వేగా జువెలర్స్ లో మోడల్స్ తో అక్షయ తృతీయ ప్రత్యేక ఆభరణాల కలెక్షన్ ను ప్రదర్శన చేపట్టారు. వేగా జువెలర్స్, జూబ్లీ హిల్స్, దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద జ్యువెలరీ ఫెస్టివల్‌ని నిర్వహించడం ద్వారా జ్యూయలరీ షాపింగ్‌లో గొప్పతనాన్ని, విలువను పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది. బంగారం, డైమండ్, పోల్కీ ఆభరణాలలో అపూర్వమైన ఆఫర్‌లతో, వేగా జ్యువెలర్స్ ఈ అక్షయ తృతీయను తన కస్టమర్‌లకు శుభప్రదంగా మారుస్తోంది అని నో వేస్టేజ్, నో మేకింగ్ చార్జెస్, బంగారం కు మాత్రమే చెల్లింపుతో ఈ వారం పాటు ఇస్తున్నట్టు వేగ జువెలర్స్ మేనేజ్మెంట్ తెలిపారు. 24 క్యారెట్స్






ఆభరణాలను సున్నా వ్యర్థం, జీరో మేకింగ్ ఛార్జీలతో అందించనుంది. వజ్రాభరణాలు క్యారెట్‌కు ఫ్లాట్ ?47,999/-, అన్ని వజ్రాభరణాలపై జీరో వేస్ట్, జీరో మేకింగ్ ఛార్జీలు జీవితకాలంలో ఒకసారి మాత్రమే అందించే ఈ ఆఫర్‌లు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయి.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
25, ఏప్రిల్ 2025


## సెట్ అయిన వాళ్ళతోనే లైనప్



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని.. వరుస ప్రాజెక్టులతో ఎంత బిజీగా ఉన్నారో అందరికీ తెలిసిందే. తన లైనప్‌లో క్రేజీ సినిమాలు చేర్చుకుంటూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇప్పుడు హిట్–3 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అర్జున్ సర్కార్‌గా వయొలెంట్ పోలీస్ ఆఫీసర్‌గా మూవీలో కనిపించనున్నారు. ఇప్పటికే హిట్–3పై మంచి అంచనాలు ఉండగా, సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా భావిస్తున్నారు. నాని అకౌంట్‌లో మరో హిట్ పక్కా అని చెబుతున్నారు. అదే సమయంలో నాని లైనప్ కోసం ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది. ఇప్పటికే అనౌన్స్ చేసిన ప్యారడైజ్‌ను త్వరలో స్టార్ట్ చేస్తామని కొద్దిరోజులుగా చెబుతున్నారు నాని. దసరాతో సూపర్ హిట్ అందించిన శ్రీకాంత్ ఓదెల.. మరోసారి ప్యారడైజ్ మూవీకి గాను నానితో వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. మే 2 నుంచి షూటింగ్ మొదలు కానుందని తాజాగా వెల్లడించారు నాని. 12వ తేదీ నుంచి తాను షూటింగ్ లో పాల్గొంటానని చెప్పారు. 2026 మార్చి 26న సినిమా రిలీజ్ కానుందని పేర్కొన్నారు. ప్యారడైజ్ తర్వాత సుజీత్ తో చేసే సినిమా మొదలు కానుందని చెప్పారు. అయితే ప్రస్తుతం సుజీత్.. పవన్ కళ్యాణ్ తో ఓజీ చేస్తున్నారు. అది కంప్లీట్ అయ్యాక.. నాని సినిమాను స్టార్ట్ చేయనున్నట్లు అర్థమవుతోంది.

అదే సమయంలో దర్శకులు త్రివిక్రమ్, శేఖర్ కమ్ముల.. నాని వేర్వేరుగా సినిమాలు చేస్తారని ఎప్పటి నుంచో రూమర్స్ వస్తున్నాయి. తాను, వెంకటేష్ సర్ హీరోలుగా ఓ సినిమా చేయాలని త్రివిక్రమ్ కొన్నాళ్ల క్రితం అనుకున్నారని నాని తెలిపారు. ఇటీవల అయితే ఎలాంటి అప్‌డేట్ లేదని, ఏం జరిగిందో కూడా తెలియని అన్నారు. ఆ తర్వాత శేఖర్ కమ్ముల సర్, తాను సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నామని చెప్పారు. పలుమార్లు కథ కోసం చర్చలు కూడా జరిగాయని, కానీ సెట్ అవ్వలేదని చెప్పారు. ఇటీవల మరోసారి మీట్ అయ్యామని అన్నారు. అంటే ఆ రెండు సినిమాలు స్టోరీ డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నాని లైనప్ చూసి మాత్రం ఇప్పుడు అంతా షాకవుతున్నారు.



## ‘తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను సాంగ్

మల్లేశం, బలగం, 35, కోర్ట్ ... ఇలా వరుస విజయాలతో ప్రియదర్శి దూసుకుపోతోన్నారు. ప్రియదర్శి హీరోగా, రూపా కొడవయూర్ హీరోయిన్‌గా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం ‘సారంగపాణి జాతకం’ ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. బుధవారం నాడు టీం అంతా కూడా విజయవాడలో సందడి చేసింది. ‘సారంగపాణి జాతకం’ టీం దుర్గమ్మని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకుంది. రేపు వైజాగ్ లో హంగామా చేయబోతున్నారు. వైజాగ్ లో ప్రీమియర్ షో కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదే ఊపులో ‘సారంగపాణి జాతకం’ నుంచి స్పెషల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీ కథ ఏంటో చెప్పేలా సాగే ఈ ‘సారంగపాణి జాతకం’ థీమ్ పాట ప్రస్తుతం శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. ఈ ‘సారంగపాణి జాతకం’ థీమ్ సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించారు. వివేక్ సాగర్ క్యాచీ ట్యూన్‌కు రామ్ మిర్యాల గాత్రం మరింత ఆకర్షణగా నిలిచింది. ‘సారంగపాణి జాతకం’ సినిమా ఎలా ఉంటుందో ఈ ఒక్క పాటలోనే చెప్పే ప్రయత్నం చేశారు.



‘బేబీ’ లాంటి కల్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించి మరోసారి తన జడ్జ్‌మెంట్‌ను నిరూపించుకున్న నిర్మాత ఎస్‌కేఎన్. ఈ నిర్మాతకు చిన్న

## చిన్న సినిమాలకు అండగా నిలుస్తూ...ఎస్‌కేఎన్

సినిమాలంటే ప్రేమ, గౌరవం. పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమా కూడా విజయం సాధించాలని ఆయన ఎప్పుడూ కోరుకుంటాడు. వీలున్నంత వరకు చిన్న సినిమా ప్రమోట్ అవ్వడానికి తన వంతు సహాయం అందిస్తుంటాడు.

ఇప్పుడు ఈ కోవలోనే ఇటీవల సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటించిన సోదరా ట్రైలర్ విడుదల వేడుకకు అతిథిగా హాజరైన ఎస్‌కేఎన్, ఈ చిత్రం ఓ స్పెషల్ ప్రీమియర్‌ను తను సొంతంగా థియేటర్ బుక్ చేసుకుని, తన స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఈ సినిమా చూపిస్తానని మాటిచ్చాడు. అయితే సాధారణంగా సినీ పరిశ్రమలో మాట మీద నిలబడటం చాలా తక్కువగా ఉంటుందని, ఒకవేళ ఏదైనా సపోర్ట్ చేస్తామని చెప్పిన అది ప్రకటనల వరకు పరిమితం అవుతుందనే అపోహ కొందరిలో ఉంటుంది. అయితే ఎస్‌కేఎన్ మాత్రం తను ఒక సారి మాట ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంటాడు. ఈ కోవలోనే ఎస్‌కేఎన్ సోదరా చిత్రం స్పెషల్ ప్రీమియర్‌ను తన సొంత ఖర్చుతో అనగా గురువారం ఏప్రిల్ 24న సాయంత్రం ఏషియన్ అల్లు అర్జున్ ‘(ఎఎఎ) మల్టీప్లెక్స్ థియేటర్‌లో ఏర్పాటు చేశాడు. సోదరా చిత్రాం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. సాధారణంగా ఎస్‌కేఎన్ ఎవరికైనా ఆపద ఉందని తెలిసినా ఆర్థికంగా ఆదుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి.

ముఖ్యంగా తెలుగు సినీ పరిశ్రమలోని ప్రతి హీరో అభిమానులకు కూడా వారికి ఏదైనా ఆపద ఉంటే ట్విట్టర్‌లో స్పందించి వారిని ఆదుకున్న ఘటనలు కూడా ఉన్నాయి.

## మే 2వ వారంలో ఎర్రచీర



ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని ప్రధాన పాత్ర పోషించిన చిత్రం ‘ఎర్రచీర’. ‘ది బిగినింగ్’ అనేది ట్యాగ్ లైన్. సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మించడమే కాకుండా ఇందులో కీలక పాత్రను పోషించారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ బ్యాక్ డ్రాప్ తో రూపుదిద్దుకున్న ఈ సినిమా 25 ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పలు సాంకేతిక కారణాలతో విడుదల వాయిదా పడింది. ఇప్పుడీ సినిమాను వేసవి కానుకగా మే రెండో వారంలో విడుదల చేయబోతున్నట్టు దర్శక నిర్మాత సుమన్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ “ఈ నెల 25న రిలీజ్ కావాల్సిన ఎర్రచీర కొన్ని టెక్నికల్ కారణాలతో వాయిదా పడింది. మే నెలలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకుని రావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. కంటెంట్ మాత్రం ఖతర్నాక్ గా ఉంటుంది. కామెడీ, హారర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్ అన్నీ కలగలిపి ఎక్కడా బోర్ కొట్టకుండా సిద్ధం చేసుకున్నాం. సినిమా చూసి బయటకు వెళ్లే ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుని బయటికి వెళ్తారు అని చెప్పగలను.

## ‘కొరగజ్జ’తో ప్రయోగం చేసే అవకాశం



త్రివిక్రమ సినిమాస్, సక్సెస్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహించిన చిత్రం ‘కొరగజ్జ’. కర్ణాటక, కేరళలోని కరావళి (తులునాడు) ప్రాంతంలో, ముంబైలోని కొన్ని ప్రదేశాలలో పూజించబడే ప్రధాన దేవత కొరగజ్జ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సుధీర్ అత్తవర్‌తో కలిసి పనిచేస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ ఈ ప్రాజెక్ట్‌ను ఓ ప్రత్యేక అనుభవంగా చెబుతున్నారు. ఈ చిత్రంతో తాను మ్యూజిక్‌లో సరికొత్త ప్రయోగాల్ని చేశానని తన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి పంచుకున్నారు. ‘ఈ చిత్రానికి సంగీతం కంపోజ్ చేయడానికి ఎంతో రీసెర్చ్ చేయాల్సి వచ్చింది. సంగీతంలో కొత్త ప్రయోగాల్ని చేయాల్సి వచ్చింది. గత చరిత్రను తెలుసుకోవాల్సి వచ్చింది. అందుకే కాస్త ఎక్కువ సమయం పట్టింది. నాటి ఆచారాలను, సంప్రదాయాల్ని అర్థం చేసుకున్న తర్వాత నాకు ఈ ట్యూన్స్ వచ్చాయి. దర్శకుడికి నా పని నచ్చినందుకు, నేను ఇచ్చిన మ్యూజిక్ నచ్చినందుకు సంతోషంగా ఉంది. ‘కొరగజ్జ’ కథాంశం కొత్త సంగీతాన్ని అన్వేషించ డానికి, కొత్త శైలిని కనిపెట్టడానికి నాకు వీలు కల్పించింది. ఈ చిత్రం నాకు ఎంతో సవాలుగా అనిపించింది’ అని అన్నారు. “కాంతార” సినిమా కంటే ఎంతో భిన్నంగా ఉంటుందని దర్శకుడు వెల్లడించారు. వేల దేవతలకు నిలయమైన కర్ణాటక, కేరళ గొప్ప సాంస్కృతిక వారసత్వంలో ‘కాంతార’ ఒకరిని మాత్రమే చూపించింది. దీనిపై ఈ.పి. విద్యాధర్ శెట్టి సహాయంతో దర్శకుడు సుధీర్ అత్తవర్ పరిశోధన చేశారు. ‘కాంతార’ తర్వాత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మల్టీ లాంగ్వేజెస్‌లో విడుదల కానుంది.



## ‘కాళాంకి బైరవుడు’ ఇంటెన్స్ ఫస్ట్ లుక్

శ్రీరాముడింట శ్రీక్రిష్ణుడంట, నివాసి చిత్రాల తరువాత గాయత్రీ ప్రొడక్షన్ నిర్మిస్తున్న చిత్రం “కాళాంకి బైరవుడు”. హారర్, థ్రిల్లర్ జోనర్ లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో రాజశేఖర్ వర్మ, పూజ కిరణ్ హీరో, హీరొయిన్‌గా నటిస్తున్నారు. హరి హరన్.వి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కె.ఎన్.రావు, శ్రీనివాస రావు.ఆర్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ ని రాజశేఖర్ జీవిత లాంచ్ చేశారు. హీరోని ఇంటెన్స్ లుక్ లో పవర్ ఫుల్ గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆమని, రితిక చక్రవర్తి, నాగ మహేష్, బలగం జయరాం, భవ్య, మహమద్ బాషా, బిల్లి మురళి నటిస్తున్నారు.

## అందాల నేహా



సౌత్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేహా శెట్టి.. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. ‘డీజే టిల్లు’ సినిమాలో తన అందం, అభినయం, గ్లామర్ మిక్స్ చేసిన స్టైల్‌తో నేహా ఒక్కసారిగా యువత మనసు దోచుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ ఆమెకు ఎన్నో అవకాశాలను తెచ్చిపెట్టింది. అలాంటి నేహా తాజాగా మరోసారి తన స్టన్నింగ్ లుక్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన తాజా ఫోటో షూట్ స్టిల్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. డార్క్ సీక్విన్ లెహంగాలో, స్టైలిష్ బ్లౌజ్‌తో కుర్రకారును మంత్ర ముగ్ధుల్ని చేస్తోంది నేహా. సూర్యకాంతి కాంతుల్లో ఆమె చర్మ సౌందర్యం మరింత గ్లో ఇచ్చేలా కనిపించగా, మేకప్, జ్యూవె లరీ, లైట్ షేడ్‌లు అన్నీ కలసి మాజిక్‌ను చూపి స్తున్నాయి. ఈ ఫోటోలపై ఇప్పటికే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. నేహా పోస్ట్ చేసిన ప్రతి ఫోటోలో మునుపటి కంటే మరింత గ్రేస్, కాంతి కనిపిస్తోంది. ముఖ్యంగా హాఫ్ కవర్ చేసే ట్రాన్స్‌పరెంట్ దూపట్టాతో తీసిన షాట్ మాత్రం ఔరా అనిపించేలా ఉంది. ట్రెండీ లెహంగా మోడర్న్ డిజైన్‌తో, క్లాసిక్ టచ్‌తో మిక్స్ కావడం చూసి ఫ్యాషన్ లవర్స్ ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో బిజీగా మారింది. గ్యాప్ తర్వాత మంచి కథలతో, గ్లామర్‌కు స్కోప్ ఉన్న పాత్రలతో వెనక్కి తిరిగి చూడకూడదనుకుంటోంది. ఇప్పటికే ఆమె నటిస్తున్న కొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి.

## మే1 నుంచి ‘బ్రొమాన్స్’ స్ట్రీమింగ్



ఇటీవల థియేటర్స్‌లో విడుదలై ప్రేక్షకాదరణ పొందిన హాస్యభరిత చిత్రం ‘బ్రొమాన్స్’ ఇప్పుడు ప్రముఖ ఓటీటీ మాధ్యమం సోనీ లివ్‌లో మే 1 నుంచి సోనీ లివ్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది. హాస్యం, యాక్షన్, డ్రామా, స్నేహంపై , హృదయాన్ని హత్తుకునే భావోద్వేగ సన్నివేశాలతో ఈ మలయాళ సినిమా తెరకెక్కింది. థియేటర్స్‌లో ఈ సినిమాను చూడలేకపోయినవారు ఆ మ్యాజిక్‌ను ఇప్పుడు మీ ఇంట్లోనే చూసి ఆస్వాదించవచ్చు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అరుణ్ డి.జోస్ మాట్లాడుతూ “బ్రొమాన్స్’ చిత్రాన్ని థియేటర్స్‌లో వీక్షించి తమ ప్రేమాభిమానాలను అందించిన ప్రేక్షకులను ఎప్పటికీ మరచిపోలేను. ఇది అందరి హృదయాలను హత్తుకున్న ఫ్రెండ్ షిప్ స్టోరి. చక్కటి డ్రామా, సస్పెన్స్ వంటి చాలా ఎలిమెంట్స్‌ను ఇందులో మనం చూడొచ్చు. అందుకనే ప్రేక్షకులకు సినిమా ఎంతగానో నచ్చింది. కనిపించకుండా పోయిన ఓ స్నేహితుడిని వెతికే స్నేహితుల కథ. మే 1నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుండం ఆనందంగా ఉంది. దీంతో ఈ చిత్రం మరింత మంది పేక్షకుల హృదయాలను ఆకట్టుకుంటుందనటంలో సందేహం లేదు” అన్నారు. అరుణ్ డి.జోస్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘బ్రొమాన్స్’ చిత్రం బింటో అనే యువకుడి కోణంలో కథ నడుస్తుంది. అతను తన సోదరుడి స్నేహితులతో కలిసి కనిపించకుండా పోయిన తన సోదరుడిని వెతకటానికి ప్రయత్నిస్తాడు. కథంతా ఓ రాత్రిలోనే జరుగుతుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**